## బీఎస్పీ తెలంగాణ భరోసా సభ

# గోడపత్రిక ఆవిష్కరణ

**శామ్, మే05(కెరటం ప్రతినిధి)**

ఇల్లందు పట్టణం బస్టాండ్ సెంటర్ సివిల్ లైన్‌లో సామాజిక పరివర్తన, అనచివేత, దొరల పాలన నుండి విముక్తి, బహుజన రాజ్యాధికారం కొరకు బీఎస్పీ ఆధ్వర్యంలో తెలంగాణ భరోసా సభ మే 7వ తారీఖున విద్యార్థి అమరుల ప్రాంగణం, సరూర్ నగర్ హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బివిస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జి కుమారి మాయావతి విచ్చేయనున్నారు. ఈ సందర్బంగా బాదావత్ ప్రతాప్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు చేతుల మీదుగా గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ ఇది తెలంగాణ ప్రజల భరోసా సభ, బహుజనుల ఆత్మగౌరవ సభ అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీలు, అగ్రవర్ణాలలోని పేదలు అందరూ బహుజనులే. బహుజనుల రాజ్యం వచ్చినప్పుడు మన బ్రతుకులు మారుతాయి అన్నారు.




అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గం నుండి 2000 మందికి పైగా సభకు హాజరవుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో బహుజన రాజ్యం వచ్చి తీరుతుందని, ప్రజల జీవిత ప్రమాణాలు మెరుగుపడతాయని, అందరికీ విద్యా, వైద్యం ఉచితంగా ఉన్నత ప్రమాణాలతో అందిస్తూ, ఉపాధి కల్పనే ప్రథమ ఎజెండాగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, మండల నాయకులు లోకేష్, వాసు, వీరబాబు హైమావతి, వీరభద్రమ్మ, వెంకన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

---

## కీచక ఉపాధ్యాయుడిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

- పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడే కామాంధుడై కాటేస్తున్నాడు
- మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు కర్ష రత్నకుమారి

**శామ్, మే05(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో శ్రీచైతన్య టెక్నో ప్రైవేట్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న అతను అసభ్య పదజాలంతో మెసేజ్‌లు పెడుతూ నన్ను బావ అని పిలువు అని వేధిస్తూ పాతిక సంవత్సరాలు ఉన్న ఉపాధ్యాయుడు నిండు 14 ఏళ్ళ కూడా లేని ఆరవ తరగతి బాలికను వేధిస్తూ మనోవేదనకు గురిచేస్తూ ఎవరికి చెప్పుకోలేక చివరికి అతని శాడిజం తట్టుకోలేక చివరకు తల్లిదండ్రులకు చెప్పుకున్న కథనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినది. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు



మహిళా సమాఖ్య, పిడిఎస్‌యు విద్యార్థి సంఘ నాయకురాలు మంజుల, అక్కడికి వెళ్లి ప్రిన్సిపల్‌ని వివరాలు తెలుసుకోగా అతనిని కాలేజీలో నుండి తీసివేసినట్లుగా అతనిపై ఫోక్సో కేసు పెట్టి ఎఫ్ఐఆర్ అయినట్లుగా చెప్పడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను చేర్చుకునేటప్పుడు ఉన్న ఉత్సాహం యాజమాన్యానికి పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడంపై ఉండడం లేదని, ఉపాధ్యాయుడికి కావలసిన బీఈడీ క్వాలిఫై లేని ఉపాధ్యాయులను తక్కువ జీతాలకు పెట్టుకొని సరియైన విద్యను అందించగపోగా మ్యానర్స్ లేని ఉపాధ్యాయులను పెట్టుకొని పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న స్కూళ్లపై కాలేజీలపై యాజమాన్యుల లైసెన్సులు రద్దు చేయాలని అలాగే పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని విద్యాశాఖ వారిని డిమాండ్ చేశారు. అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని ఆలస్యం చేయకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టు నిర్వహించి అతనిని కఠినంగా శిక్షించాలని, మహిళా సమాఖ్య నుండి డిమాండ్ చేశారు. అలాగే స్కూల్‌లలో పిల్లలకు నెలకు రెండు, మూడు, సార్లు ఎవర్నస్ ప్రోగ్రామ్స్ నిర్వహించి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్‌పై ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కరీష రత్నకుమారి, విద్యార్థి సంఘ నాయకురాలు, పిడిఎస్‌యు విద్యార్థి సంఘ నాయకురాలు మంజుల, వెంకటలక్ష్మి .భాగ్యలక్ష్మి, షమీంమ్, రామ టాకీస్ ధనలక్ష్మి,, తదితరులు పాల్గొన్నారు.





## తడిపొడి చెత్త నిర్వహణ

# పటిష్టంగా చేపట్టాలి

- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో చెత్త బుట్టల పంపిణీ

**శామ్, మే05(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పురపాలక సంఘ కార్యాలయము నందు మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని తడి చెత్త పొడి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా శాశనసభ్యులు మాట్లాడుతూ.. కొత్తగూడెం పట్టణంలో ఉన్న 36 వార్డులలో పారిశుధ్య పనులు, తడి చెత్త పొడి చెత్త నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని మునిసిపల్ పారిశుధ్య సిబ్బందికి, అదేవిధంగా మెప్మా సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మునిసిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలోని మునిసిపల్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి తడి పొడి చెత్త బుట్టలు అందజేయాలని, ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు భాగస్వాములు అయి పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరిగేలా చూడాలని తెలియజేశారు. తడి పొడి చెత్త సేకరణలో ఆర్.పి లు మరింత మెరుగ్గా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వ్యర్థ రహిత మునిసిపాలిటీగా కొత్తగూడెం పట్టణాన్ని తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దామోదర్, స్థానిక కౌన్సిలర్ అఫ్జలున్నిషా బేగంతో పాటుగా మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కోలాపురి ధర్మరాజు, కౌన్సిలర్లు బాలశెట్టి సత్యభామ, రూక్మేందర్ బండారి, కౌడగాని పరమేశ్ యాదవ్, పల్లపు లక్ష్మణ్, తంగేళ్ల లక్ష్మణ్, మోరే రూప, కూరపాటి విజయలక్ష్మి, వనచర్ల విమల, అంబుల వేణు, భూక్య శ్రీను, కంచర్ల జమలయ్య, బోయిన విజయ్, కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, పార్వతి, అనురాధ, మునిసిపల్ మేనేజర్ సత్యనారాయణ, ఏఈ రాము, శానిటరీ ఇన్స్పెక్టర్లు అశోక్ చౌహాన్, వీరభద్ర చారి, మెప్మా డీఎంసీ రాజేష్, సీవోలు, ఆర్‌పిలు పాల్గొన్నారు.



## ఉదాసీన్ మఠ్ ఆధ్యాత్మిక, విద్యా కేంద్రానికి శంకుస్థాపన చేసిన మహంత్ రఘు ముని

**హైదరాబాద్, మే05(కెరటం ప్రతినిధి)**

ఉదాసీన్ మఠ్ అధ్యక్షుడు మహంత్ రఘు ముని ఈ రోజు కూకట్‌పల్లిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ఉదాసీన్ మఠ్ ఆధ్యాత్మిక, విద్యా కేంద్రం భూమి పూజ చేశారు. ఉదాసీన్ మఠ్ అనేది దేశ విదేశాలలో లక్షలాది మంది అనుచరులను కలిగిన పూజ్యనీయమైన ఒక ఆధ్యాత్మిక కేంద్రం. ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన భక్తులతో పాటు ఉదాసీన్ మఠ్, ఉపాధ్యక్షులు, మహంత్ అరుణ్ దాస్ కూడా ఈ వేడుకకు హాజరైనారు.